గూడెం ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులు పరిశీలించిన

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్

బెజ్జంకి,జూలై 26(వుదయం ప్రతినిధి): సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల పరిధిలోని గూడెం గ్రామంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒగ్గు దామోదర్ ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అనంతరం ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రతతో పాటు వారి భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలకు రూ.20 లక్షలతో ప్రహరీ గోడ, రూ.6 లక్షలతో కిచెన్ షెడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడంతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గూడెం గ్రామ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరం బెజ్జంకి మండల అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లింగాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రావుల నర్సయ్య, యూత్ ప్రెసిడెంట్ కర్రావుల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

అవుట్‌డోర్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

పరకాల జులై 26 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణంలో అవుట్‌డోర్ ఫోటో అండ్ వీడియో వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీధర్ ముఖ్య అతిథిగా హాజరై, నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కమిటీలో అధ్యక్షుడిగా బండారి గిరిప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా బాసాని సుమన్, కోశాధికారిగా గూడెల్లి శివకుమార్ ఎన్నికయ్యారు. గౌరవ అధ్యక్షుడిగా ఆకుల శ్రీధర్, గౌరవ సలహాదారులుగా బొల్లం రాజన్న, అనంతల మహేష్, పసుల బిక్షపతి బాధ్యతలు స్వీకరించారు. ఉపాధ్యక్షులుగా కనకం రమేష్, బూర కిరణ్, ఆకుల వెంకటేష్, కార్యదర్శిగా క్యాతం రాజు, సహాయ కార్యదర్శిగా మంచికట్ల ప్రభాకర్, ప్రచార కార్యదర్శిగా కౌడగాని అఖిల్ ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా రమేష్, వంశీ, సాయి కిరణ్ ఎన్నిక కాగా, సభ్యులుగా వినయ్, శ్రీనివాస్, రమేష్, నాగరాజు, బిక్షపతి, విజేందర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీధర్ మాట్లాడుతూ, ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు సమాజానికి అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని అన్నారు. అసోసియేషన్ సభ్యులు ఐకమత్యంతో పనిచేస్తూ వృత్తి అభివృద్ధితో పాటు సభ్యుల సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలియజేస్తూ, అసోసియేషన్ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.

సిపిఎం సామూహిక దీక్ష

ధర్మసాగర్ జులై 26 (వుదయం ప్రతినిధి)

ఈరోజు ఆదివారం ఉదయం పది గంటలకు కాజీపేట చౌరస్తాలో
*కాజీపేట లోని కోచ్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన భూ నిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలని
*,కాజీపేటలో రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని
*, రైల్వేలో ఆక్ట్ అప్రెంటిస్షిప్ పూర్తి చేసిన స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని సిపిఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఒక్కరోజు దీక్ష శిబిరానికి తెలుగుదేశం పార్టీ పక్షాన హాజరై సంఘీభావం తెలిపిన తెలుగు దేశం పార్టీ రాష్ట్ర నాయకులు వరంగల్ పార్లమెంటు కమిటీ అధ్యక్షులు బైరపాక ప్రభాకర్ మాట్లాడుతూ కోచ్ ఫ్యాక్టరీ కోసం విలువైన భూములు కోల్పోయిన భూనిర్వాసితులకు ఉద్యోగాలు ఇవ్వాలి పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న ఈ సమయంలోనే కాజీపేట రైల్వే డివిజన్ ను ప్రకటన చేయాలి
కోచ్ ఫ్యాక్టరీ చుట్టు ప్రక్కల ఉన్న గ్రామాల స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వాలని మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. ఇందులో పాల్గొన్నవారు బర్ల యాకోబు మాజీ కార్పొరేటర్ కాలమాల మహేందర్ కాజీపేటపట్టణ అధ్యక్షులు బైరి శేషాద్రి 64 వ డివిజన్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

సర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి

ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు
హసన్‌పర్తి జూలై26 (వుదయం ప్రతినిధి):

ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో ఓటర్ల వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించాలని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు సూచించారు. హన్మకొండ జిల్లా జీడబ్ల్యూఎంసీ 2వ డివిజన్ గుండ్ల సింగారంలోని ఎస్ఐఆర్ హెల్ప్‌డెస్క్‌ను ఆదివారం డివిజన్ అధ్యక్షుడు పుట్ట తిరుపతి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సందర్శించి, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్ ఫారాల నమోదు, డిజిటలైజేషన్ ప్రక్రియ పై బీఎల్‌వోలు, బీఎల్ఏలను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..., డివిజన్‌లో ప్రతి అర్హుడి ఓటు నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బూత్‌ల పరిధిలో ఒక్క ఓటు కూడా కోల్పోకుండా ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ప్రత్యేక దృష్టి సారించి బాధ్యతతో పని చేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్యూమరేషన్ ఫారాలు పూరించడంలో బీఎల్ఏలు ఓటర్లకు అవగాహన కల్పించి సహకరించాలని తెలిపారు. ఓటర్ల నుంచి సేకరించిన ఎస్ఐఆర్ ఫారాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని అధికారులను ఆదేశించారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైనదని, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు ఎంత ముఖ్యమో, ఓటరు జాబితాలో పేరు ఉండడం కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గడువులోపు ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా ప్రక్రియను పూర్తి చేయాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో 2వ డివిజన్ మాజీ కార్పొరేటర్ బానోత్ కల్పన, ఏనుమాముల మార్కెట్ డైరెక్టర్ రైతు రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పోలం అనిల్ రెడ్డి, హన్మకొండ మండల మాజీ అధ్యక్షుడు మాదాసి అజయ్, జీవన్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం
నాగర్ కర్నూల్, జులై 26 (వుదయం ప్రతినిధి):

జిల్లా కేంద్రంలోని ఎస్.టి.యూ.భవన్ లో ఆదివారం నాడు రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు కే.శ్రీధర్ రావు గారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావలసిన 6డి.ఏ.ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని పి. ఆర్.సి.ని తక్షణమే ప్రకటించాలని కోరారు.
రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పోకల సతీష్ గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ ను రద్దు చేయాలని ఓ పి ఎస్ ను అమలుపరచాలని కోరారు.రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.రమేష్ మాట్లాడుతూ విద్యారంగ పరిరక్షణ కోసం ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధన రెండు దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కరించి మండల విద్యాధికారి, డిప్యూటీ ఈవో, జూనియర్ లెక్చరర్ల పోస్టులకు పదోన్నతులు కల్పించాలన్నారు.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. మధుసూదన్ రెడ్డి గారు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల హెల్త్ కార్డ్స్ జాప్యం లేకుండా వెంటనే ఇవ్వాలన్నారు. రాష్ట్ర కార్యదర్శులు అనిల్ కుమార్ రెడ్డి,

ప్రభాకర్ గారు మాట్లాడుతూ జిపిఎఫ్, మెడికల్ రీయంబర్స్మెంట్, సరెండర్ లీవ్ పెండింగ్ బిల్లులను తక్షణమే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.రిటైర్ అయిన ఉపాధ్యాయులకు రావలసిన బెనిఫిట్స్ అన్ని ఇవ్వాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు వి.సత్యనారాయణ, కరుణాకర్ రెడ్డి, మల్లయ్య, మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బాలస్వామి, సురేష్ బాబు,శ్రీనివాసచారి, వెంకటస్వామి, హనుమంతు,శేఖర్, నరసింహ,నారాయణ, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

SIR"పై BLAలు అప్రమత్తంగా ఉండాలి

టీపీసీసీ కో-ఆర్డినేటర్ రాచర్ల వెంకటేశ్వర్లు
నాగర్‌కర్నూల్, తెల్కపల్లి మండలాల్లో పర్యటన
నాగర్ కర్నూల్, జులై 26 (వుదయం ప్రతినిధి) :

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ (SIR) ప్రక్రియపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు వచ్చే నెల 3వ తేదీ వరకు అప్రమత్తంగా ఉండాలని BLA, EROలకు టీపీసీసీ కోఆర్డినేటర్, సర్ ప్రోగ్రామ్ నియోజక వర్గ ఇంచార్జ్ రాచర్ల వెంకటేశ్వర్లు సూచించారు.సర్ కార్యక్రమంలో భాగంగా ఆదివారం నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తెల్కపల్లి మండలం మరియు నాగర్ కర్నూల్ మున్సిపాలిటీలో టీపీసీసీ కోఆర్డినేటర్ శ్రీ రాచర్ల వెంకటేశ్వర్లు విస్తృతంగా పర్యటించారు.
ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలోని తెల్కపల్లి మండలం మరియు నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో EROలు, BLAల పనితీరును సమీక్షించి, వారి కార్యాచరణపై అడిగి తెలుసుకున్నారు.ఎన్నికల ప్రక్రియలో BLAలు సమర్థవంతంగా పనిచేస్తున్న తీరును రాచర్ల వెంకటేశ్వర్లు ప్రశంసించారు. అలాగే, ఇంకా ఎన్యూమరేషన్ ఫారాలు సమర్పించని ఓటర్లను మిగిలిన రోజుల్లో తప్పనిసరిగా వారి ఇళ్లకు వెళ్లి వ్యక్తిగతంగా కలిసి ఫారాలను పూర్తి చేయించి సమర్పించేలా చర్యలు తీసుకోవాలని BLAలకు సూచించారు. తెలకపల్లి మండల పరిధిలో తహసీల్దార్ ఆధ్వర్యంలో BLO చేస్తున్న పని తీరును

స్వయంగా సెంటర్ దగ్గరికి వెళ్లి SIR ప్రక్రియ ఎంత వరకు పూర్తి చేశారో అడిగి తెలుసుకున్నారు.ఓటరు నమోదు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా పూర్తి చేసి ప్రతి అర్హుడైన ఓటరిని జాబితాలో చేర్చేందుకు BLOలతో కలిసి BLAలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు.ఈ సమావేశంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మంఖాల దాసు, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మల్లేష్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోలమోని రామకృష్ణ, సహకార సంఘం బ్యాంక్ వైస్ చైర్మన్ యాదయ్య, సర్పంచ్ చంద్రశేఖర్, ఉప సర్పంచ్ శ్రీను, అబ్దుల్ హమీద్ ఖాన్, వివిధ బూత్‌ల సూపర్వైజర్లు, BLAలు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సాలమ్మ మృతిపై సంతాపం కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపిన మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ మాజీ ఏఎంసి వైస్ చైర్మన్

*** ఏడుదోడ్ల జితేందర్ రెడ్డి**
*** పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్**
పర్వతగిరి , జూలై 26 (వుదయం ప్రతినిధి):

పర్వతగిరి మండలం బూరుగుమల్ల గ్రామంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకుడు మాతృమూర్తి కీ. శే.సిరిపురపు సాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకున్న మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఏడుదోడ్ల జితేందర్ రెడ్డి పర్వతగిరి పిఎసిఎస్ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్ ఆదివారం వారి స్వగృహానికి వెళ్లి మల్లారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, ఈ కష్ట సమయంలో అందరూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ

సర్పంచ్ బొబ్బాల.జనార్దన్ రెడ్డి , స్థానిక సర్పంచ్ ఏలికట్టే క్రిష్ణ వేణి వేణు గౌడ్ , శ్రీనివాస్ రెడ్డి , సాయిబాబా , శేఖర్ , కుమారస్వామి , అనిల్ , స్వామి తదితరులు పాల్గొన్నారు.

వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వల్లెపు సాంబరాజు ఎన్నిక

హసన్ పర్తి జూలై26 (వుదయం ప్రతినిధి):

హసన్ పర్తి మండల వడ్డెర సంఘం అధ్యక్షుడిగా వల్లేపు సాంబరాజు ని యమితులయ్యారు. తెలంగాణ వడ్డెర సంఘం హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సూర రవీందర్ అధ్యక్షతన ఆదివారం హసన్ పర్తి మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాలలో మండల వడ్డెర సంఘం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు విచ్చేసి మండలంలో ఉన్న అన్ని గ్రామాల వడ్డెర కులస్తులతో చర్చించి హసన్ పర్తి మండల వడ్డెర సంఘం నూతన అధ్యక్షుడిగా
వల్లెపు సాంబరాజు, మండల మహిళా అధ్యక్షురాలుగా
ఓర్సు మంగమ్మ ఉపాధ్యక్షులుగా
దండుగుల శ్రీను,
బొంత రమేష్, ప్రధాన కార్యదర్శిగా
వల్లెపు అయిలయ్య,
కోశాధికారిగా
వల్లపు సంపత్, కార్యదర్శిలుగా
పల్లబోయిన కుమారస్వామి,
బొంత రమేష్, సహాయ కార్యదర్శిగా
రాపోలు శ్రీరాములు, ప్రచార కార్యదర్శిగా సూరా రాజయ్య, మండల యూత్

అధ్యక్షుడిగా కుంచం వినోద్ కుమార్, నూతన మండల యూత్ ఉపాధ్యక్షులు వల్లెపు రాజేందర్ లను నియమించి, నియామక పత్రాలు అందజేశారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి అయిలమల్లు మాట్లాడుతూ...., మండలంలో ఉన్న అన్ని గ్రామాల వడ్డెర కుల బంధువులకు అందుబాటులో ఉండే విధంగా ఈ మండల కమిటీని ఏర్పాటు చేశామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా గౌరవ అధ్యక్షురాలు
శివరాత్రి రాజమ్మ , తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే త్వరగా కోలుకోవాలని బీఆర్ఎస్ శ్రేణుల ప్రత్యేక పూజలు

వరంగల్ జిల్లా
వుదయం ప్రతినిధి జులై 26.

నర్సంపేట మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పెద్ది సుదర్శన్ రెడ్డి హార్ట్‌ఎటాక్ రావడంతో హాస్పటల్లో చేరిన విషయం తెలుసుకొని బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ది సుదర్శన్ రెడ్డి సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షిస్తూ నర్సంపేట నియోజకవర్గ వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నియోజకవర్గ అభివృద్ధికి విశేష కృషి చేశారని గుర్తు చేశారు. ఆయన అనారోగ్య వార్త తెలిసినప్పటి నుంచి కార్యకర్తలు, అభిమానులు ఆందోళన చెందుతున్నారని, భగవంతుని కృపతో ఆయన త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో ప్రజల సేవలో మళ్లీ చురుకుగా పాల్గొనాలని కోరుకుంటూ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నర్సంపేట పట్టణంతో పాటు వివిధ మండలాల్లోని దేవాలయాల్లో వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక అర్చనలు, హోమాలు, అభిషేకాలు నిర్వహించారు. కొబ్బరికాయలు కొట్టి, దీపారాధనలు చేసి, భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. ఆలయాల్లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం కోసం సామూహికంగా

ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, పెద్ది సుదర్శన్ రెడ్డి రాజకీయ నాయకుడిగానే కాకుండా ప్రజల కష్టసుఖాల్లో అండగా నిలిచే వ్యక్తిగా ప్రత్యేక గుర్తింపు పొందారని పేర్కొన్నారు. ఆయన త్వరగా కోలుకుని మళ్లీ ప్రజల మధ్యకు వచ్చి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని ప్రతి ఒక్కరూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని అన్నారు. ఆలయాల్లో ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే ఆరోగ్యం మెరుగుపడాలని, ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని భగవంతుడిని వేడుకుంటూ బీఆర్ఎస్ శ్రేణులు సామూహిక ప్రార్థనలు నిర్వహించాయి. ఈ కార్యక్రమం నియోజకవర్గవ్యాప్తంగా భక్తి, విశ్వాస వాతావరణంలో జరిగింది.

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుటుంబ సభ్యులను పరామర్శ

- మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు

వర్ధన్నపేట జులై 26 (వుదయం ప్రతినిధి):

వర్ధన్నపేట పట్టణ కేంద్రంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఎలేందర్ రెడ్డి తండ్రి మల్లారెడ్డి మరణించగా విషయం తెలుసుకున్న మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు వారి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శి ప్రగాఢ సంతాపం తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు పులి శ్రీను, ఎండీ అన్వర్, తుల్ల రవి, వెంకట్, ఎల్లగౌడ్, రజిత, తుమ్మల యాకయ్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పెద్ది సుదర్శన్ రెడ్డి ని పరామర్శించిన ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు

హన్మకొండ, జులై 26 (వుదయం ప్రతినిధి):

హన్మకొండ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్వగృహం నుండి ఉదయం గుండెపోటుతో హన్మకొండ రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని పరామర్శించి అతని ఆరోగ్య పరిస్థితిపై ఆసుపత్రిలో డాక్టర్ల తో మాట్లాడి చికిత్స అందిస్తున్న తీరును అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి భార్య స్వప్న ని మరియు కుటుంబ సభ్యులను కలిసి ధైర్యం చెప్పారు.
సుదర్శన్ రెడ్డి కి మెరుగైన చికిత్స అందిస్తున్నారు. ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. సోషల్ మీడియాలో వస్తున్న వార్తలను ఎవరు నమ్మకండి అని ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు తెలిపారు.

అమ్మకు ప్రత్యామ్నాయం లేదు

- విశ్వంలో సృష్టి అమ్మ
- పసరంటిన కొడవలి పుస్తకావిష్కరణ
- మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- మాజీ శాసనసభ్యులు మర్రి జనార్దన్ రెడ్డి
- ప్రొఫేసర్ కోయి కోటేశ్వరరావు
- మహిళా అధ్యయన కొల్లాపురం విమల

నాగర్ కర్నూల్ జులై 26 (వుదయం బ్యూరో)

విశ్వంలో సృష్టి అమ్మ అని అమ్మకు ప్రత్యామ్నాయంలేదని అమ్మనే ఒక చరిత్ర. అంటూ మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారుఆదివారం నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని తిరుమల ఫంక్షన్ హల్లో నెలపొడుపు సాహిత్య సాంస్కృతిక సాహిత్య వేదిక ఆధ్వర్యంలో ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య రచించిన "పసరంటిన కొడవలి" పుస్తకాన్ని మాజీమంత్రి నిరంజన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యె మర్రిజనార్దన్ రెడ్డి, కోయికోటేశ్వర రావు ఆవిష్కరించారు.

మాజీ ఎమ్మెల్యే మర్రిజనార్దన్ రెడ్డి మాట్లాడుతూ

ప్రొఫేసర్ కోయికోటేశ్వర్ రావు పసరంటిన కొడవలి పుస్తకాన్ని పరిచయం చేస్తూ అమ్మ వస్తుత్పత్తి భాగంలో ప్రముఖ పాత్ర వహిస్తుందని అలాగే తమపిల్లల పట్ల సమాజం పట్ల సరియైన వైఖరిని తీర్చేదిద్దె క్రమంలో అగ్రభాగాన అమ్మ నిలుస్తుందంటూ ఈసందర్భంగా తన తల్లిని తలుచుకుంటూ తన ఆత్మీయుల తల్లులను కూడా కవిత్వీకరించాడాన్ని కొనియాడారు. తెలుగు సాహిత్యంలో అమ్మలపై చాలా మంది కవితలు సంకలనాలు వచ్చాయిగాని ఒక్కడే అందరి తల్లులపై కవిత్వాన్ని రాయడం వనపట్ల సుబ్బయ్య కే సాధ్యమని అన్నారు.ఈక విత్వంలో పాలమూరు నుడికారాలు జాతీయాలను కమ్మనైన అలంకారాలను చేర్చారని శ్రామిక చిహ్నమైన కొడవలిని పుస్తకానికి "పసరంటిన కొడవలి"శీర్షిక పెట్టడం సమంజసమన్నారు శ్రామిక తల్లుల జీవితాన్ని అక్షరీకరించిన కవి వనపట్ల సుబ్బయ్య అని అన్నారు.
"ముక్త "తెలంగాణ మహిళా అధ్యయన వేదిక అధ్యక్షురాలు కొల్లాపురం విమల మాట్లాడుతూ నేటి తరం చైతన్యవంతమైన తరం సమస్యల పరిష్కారం కోసం వెన్నుచూపని తరమంటూ ఈ తరాన్ని కన్న తల్లులకు వందనాలని అమ్మలకు జోహార్లు అర్పించారు.ఈ కార్యక్రమంలో వనపట్ల సర్పంచ్ వాసుదేవుడు,కొట్ల నిరంజన్ రెడ్డి, కొండకింది మన్యప్ రెడ్డి, కవులు తగుళ్ల గోపాల్, ఎదిరెపల్లి కాశన్న గుడిపల్లి నిరంజన్,కల్వకోల్ మద్దిలేటి, ముచ్చర్ల దినకర్, వెంకట్ పవార్, ఖాజా ,యోగానందం, గౌస్ పాష,దేవదానం, పలుస శంకర్ గౌడ్ బైరోజు సోదరులు వెంకట్ పవార్ నీరటి బాలీశ్వర్, దేవర పాగ కృష్ణయ్య రాజేష్ పాల్గొన్నారు

కాలనీవాసుల ఆవేదన... మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం

పరకాల జులై 26 (వుదయం ప్రతినిధి:

పరకాల పట్టణంలోని 10వ వార్డు ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఉన్న వైనాలవాడ ప్రాంతంలో చెత్తాచెదారం, మురుగు నీరు పేరుకుపోవడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల పక్కన, ఖాళీ స్థలాల్లో చెత్త కుప్పలు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతూ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
చెత్త కుప్పల కారణంగా పందులు, కుక్కలు సంచరిస్తుండటంతో పాటు పాములు కూడా కనిపిస్తుండటంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ముఖ్యంగా చిన్నారులు బయటకు వెళ్లేందుకు సైతం భయపడుతున్న పరి



స్థితి నెలకొంది.
ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. వెంటనే చెత్తను తొలగించి, మురుగు నీటి సమస్యను పరిష్కరించడంతో పాటు జనావాసాల మధ్య పశువుల పెంపకాన్ని నియంత్రించాలని వారు డిమాండ్ చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మున్సిపల్ అధికారులు తక్షణమే స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కాలనీవాసులు కోరుతున్నారు.

ఛత్రపతి సాహు మహారాజ్ సేవలు చిరస్మరణీయం

హనుమకొండ టౌన్, జూలై 26 (వుదయం ప్రతినిధి) :

వెనుక బడిన వర్గాల అభ్యున్నతికి కోసం రిజర్వేషన్లు అమలు చేసి, విద్యాభివృద్ధికి వసతి గృహాలు ఏర్పాటు చేసిన ఛత్రపతి సాహు మహారాజ్ సేవలు చిరస్మరణీయమని బహుజన సమాజ్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అంబాల ప్రశాంత్ అన్నారు. వడ్డేపల్లి లోని ప్రవేట్ వేడుక మందిరములో ఆదివారం ఛత్రపతి సాహు మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి ప్రశాంత్ పూల మాల వేసి నివాళులు అర్పించారు. ప్రశాంత్ మాట్లాడుతూ బహుజనులకు 50 శాతం రిజర్వేషన్ అమలు చేసి సామాజిక న్యాయానికి పునాదివేసిన రిజర్వేషన్ల పితామహుడు సాహు మహారాజ్ కొనియాడారు. 1894

గడి బురుజు ఏరియాలో మైసమ్మ దేవాలయం నిర్మిస్తాం...

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ...

కోరుట్ల జులై 26 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ కొరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో గడిబురుజుల స్థలాలు అక్రమానికి గురవుతున్న నేపథ్యంలో అట్టి భూములను (స్థానాలను) కాపాడడానికి మైసమ్మ తల్లి దేవాలయం నిర్మాణం కొరకు భారతీయ జనతా పార్టీ కంకణబద్ధం మైసమ్మ దేవాలయం నిర్మిస్తామని తెలిపారు ఆదివారం కోరుట్ల పట్టణంలో గల గడిబుజుల స్థలాన్ని పరిశీలించిన బిజేపి నాయకులు విఎల్టీ నెంబర్ లను రద్దు పరిచి అట్టి స్థలాన్ని కోరుట్ల పట్టణ ప్రజలకు చెందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎంతో పురాతనమైన సాంప్రదాయ పకారంగా హిందూ ధర్మ బద్ధంగా పూజల అందుకుంటున్న మైసమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేయాలని శపథం చేస్తూ కొబ్బరికాయలు కొట్టి పసుపు కుంకుమతో అమ్మవారికి అభిషేకం పూజలు చేశారు అనంతరం గడి స్థలాల రక్షణకై మున్సిపల్ కమిషనర్ ఎమ్మార్వో ఆర్డిఓ లకు వినతి పత్రాలు అందజేశారు ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ఎండోమెంట్ కన్వీనర్ మాడవేణి నరేష్ కొ కన్వీనర్ గోపికృష్ణ పట్టణ బిజెపి అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ కోరుట్ల మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తిరుమల వాసు పట్టణ ప్రధాన కార్యదర్శులు చెట్లపల్లి సాగర్ మ్యకల గణేష్ ఉపాధ్యక్షులు సత్యనారాయణ బీజేవైఎం పట్టణ అధ్యక్షులు ధమ్మ సంతోష్ రెడ్డి సోషల్ మీడియా బిజెపి ఇన్చార్జి ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు

పల్లకి సేవ పంచామృతాలతో అభిషేకం ముడుపుల సమర్పణ...

ఉచిత అమృత నిర్గుండి కషాయం వితరణ...

జగిత్యాల జులై 26 (వుదయం ప్రతినిధి) ద్వాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం శ్రీ సూర్య ధన్వంతరి ఉషా చాయ సమేత శ్రీ సూర్యనారాయణ స్వామివారికి పంచామృతాలతో అభిషేకం పల్లకి సేవ ముడుపుల సమర్పణ ఉచిత అమృత నిర్గుండి కషాయ వితరణ చేపట్టారు ఆదివారం సూర్యభగవానుని ప్రత్యేక దినమని ఆదివారం హిందూ సాంప్రదాయంలో సూర్యభగవానునికి అంకితమైన పవిత్ర రోజని ఈ రోజున సూర్యదేవుని ఆరాధించడం వల్ల ఆరోగ్యం ఆయుష్మాన్ భవం విజయం ధనం ప్రసిద్ధి లభిస్తాయి అనే విశ్వాసం ఉందని తదియ పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ సూర్యధరవంత్రి దేవాలయంలో శ్రీ సూర్య భగవానునికి ప్రత్యేక పూజల అనంతరం పల్లకి సేవ నిర్వహించి అమృత నిర్గుండి కషాయం ఉచిత వితరణ చేపట్టడం జరిగిందని తెలిపారు ఈ సందర్భంగా భక్తులు సూర్యభగవానునికి ముడుపులు కట్టారు ఈ కార్యక్రమంలో ఫౌండర్ అండ్ చైర్మన్ వడ్డగట్ల రాజన్న వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్నాల శ్రీనివాస్ డాక్టర్ ధనుంజయ్ సహాయ కోశాధికారి గోపి స్వాతి కోటగిరి శ్రీనివాస్ భారతాల రాజసాగర్ వేముల రాజేష్ హరీష్ యంసాని శంకరయ్య కొక్కు తిరుపతి రేగొండ సత్యనారాయణ మహేందర్ సంధ్యారాణి అర్చకులు నరేష్ భక్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ వేడుకలు...

కోరుట్ల జులై 26 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ శాలివాహన యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బోనాల పండుగ వేడుకలను అంగరంగవైభవంగా నిర్వహించారు ఇట్టి వేడుకల్లో భక్తులు మహిళలు పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించుకొని మొక్కులు చెల్లించుకకుని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు ఇట్టి కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు సభ్యులు స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈసందర్భంగా ప్రతి మహిళ సంప్రదాయబద్ధంగా కుమ్మరి కుండలో బోనం వండి అమ్మవారికి సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు డప్పు చప్పుళ్ళ నడుమ పోతరాజుల విన్యాసాలు భక్తుల జైజైధ్వానాలతో ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది భక్తుల భక్తిశ్రద్ధలతో బోనాల వేడుకలు అత్యంత వైభవంగా కొనసాగించారు ఈ సందర్భంగా ఇటీవలి కాలంలో తగినంత వర్షాలు కురవకపోవడంతో రాష్ట్రంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని భక్తులు పోచమ్మ తల్లిని వేడుకున్నారు రైతులకు పుష్కలంగా సాగునీరు అందాలని పంటలు సమృద్ధిగా పండాలని వ్యవసాయం సుభిక్షంగా సాగాలని ప్రతి కుటుంబం సుఖశాంతులతో ఉండాలని అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ప్రార్థించారు

చింతామణి చెరువు కట్ట మైసమ్మకు ప్రత్యేక పూజలు

- అమ్మవారి ఆశీస్సులతోనే పట్టణాభివృద్ధి
- మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి

ధర్మపురి జూలై 26 (వుదయం ప్రతినిధి)పట్టణ ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం, సుభిక్షాన్ని కాపాడాలని కోరుతూ మార్కెట్ రోడ్డులోని చింతామణి చెరువు కట్ట వద్ద వెలసిన కట్ట మైసమ్మ అమ్మవారికి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పారిశుద్ధ్య, అభివృద్ధి పనులకు ఉపయోగించే వాహనా లకు చైర్‌పర్సన్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడు తూ.. పట్టణ పరిశుభ్రత, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం సాగడం లో మున్సిపల్ వాహనాల పాత్ర కీలకమైందన్నారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన సేవలు అందిం చడమే లక్ష్యంగా

సిబ్బంది పనిచే యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ గంగాధర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతిని ధులు, మున్సిపల్ అధికారులు, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ కు మరో ముందడుగు

- భూసేకరణకు నిధులు మంజూరు చేస్తూ రాష్ట్ర
- ప్రభుత్వ ఉత్తర్వులు

ధన్యవాదాలు తెలిపిన కంది శ్రీనివాస రెడ్డి

ఆదిలాబాద్ (వుదయం ప్రతినిధి) :ఆదిలాబాద్ అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎన్నాళ్లుగానో కలలు కంటున్న ఆదిలాబాద్ జిల్లా వాసుల ఎయిర్ పోర్ట్ కల సాకారమయ్యే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో అడుగు ముందుకు వేసిందని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు. ఇక్కడి ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఆదిలాబాద్ విమానాశ్రయ భూసేకరణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం తన వాటాగా 2వేల 278.14 కోట్ల నిధులు మంజూరు చేసిందని అన్నారు. ఇక కేంద్రం ఈ ప్రక్రియను వేగవంతం చేసేలా చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. వెనుకబడిన జిల్లా వాసుల చిరకాల వాంఛ నెరవేరేలా ఎయిర్ పోర్ట్ కు నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డికి , జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావుకు ఆదిలాబాద్ నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలుపుతున్నట్టు కంది శ్రీనివాస రెడ్డి తెలిపారు.

ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యాయులతో సీఎం రేవంత్ రెడ్డి ముఖాముఖి

జన్నారం,జూలై 26 (వుదయం విలేఖరి)విదేశీ విద్య అధ్యయనానికి ఫిన్లాండ్ వెళ్లొచ్చిన ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖాముఖి నిర్వహించనున్నారు. ఈ నెల 28న మంగళవారం హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో తెలంగాణ విద్యాశాఖ ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది. ఫిన్లాండ్‌లో అధ్యయనం చేసిన అక్కడి విద్యా విధానం, అనుభవాలపై జన్నారం మండలం నుండి కిష్టాపూర్ ఉన్నత పాఠశాల ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ దాముక కమలాకర్,అక్కపెల్లి గూడెం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాజాల శ్రీనివాస్ తో సీఎంతో చర్చించనున్నారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరిన మండలాల్లో జన్నారం మండలం రెండవ స్థానంలో ఉంది. ఈ రెండు పాఠశాలల్లో ప్రైవేటు నుండి ఎక్కువ మంది విద్యార్థులు చేరడమే ఇందుకు కారణమని విద్యాశాఖ అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి బానవత్ రాజేందర్,కిష్టాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు విజయకుమార్ తో పాటు ఉపాధ్యాయులు ఎంపికైన ఇద్దరు టీచర్లను అభినందించారు.

మన్ కి బాత్ కార్యక్రమం వీక్షణ...

జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతిరెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి

కోరుట్ల జులై 26 (వుదయం ప్రతినిధి) భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 136వ మన్ కి బాత్ కార్యక్రమాన్ని కోరుట్ల పట్టణంలో రైతులతో కలిసి వీక్షించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో ప్రధానమంత్రి చెప్పిన మాటలను విని రైతులతో కలిసి మాట్లాడడం జరిగింది ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు తిరుపతి రెడ్డి కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కోడిపల్లి గోపాల్ రెడ్డి బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వై అనుపు రావు బీజేపీ కోరుట్ల పట్టణ అధ్యక్షులు కస్తూరి లక్ష్మీనారాయణ కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు మల్లేష్ రెడ్డి కోరుట్ల పట్టణ కౌన్సిలర్ తిరుమల వాసు బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు తుకారాం గౌడ్ బిజెపి కోరుట్ల మండల అధ్యక్షులు విజయ్ బిజెపి నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు

బొద్దింకల స్ఫూర్తి కొత్త రాజకీయాలకు నాంది...

సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్

జగిత్యాల జులై 26 (వుదయం ప్రతినిధి) కేంద్ర మంత్రి ప్రధాన్ రాజీనామా బొద్దింకల అసాధారణ విజయం అని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సీనియర్ న్యాయవాది హరి అశోక్ కుమార్ అన్నారు ఆదివారం అసోసియేషన్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు నీట్ ను రద్దు చేసి ఆయా రాష్ట్రాలే ప్రవేశ పరీక్షలు నిర్వహించికునేందుకు అవకాశం కల్పించాలని విద్యా వ్యవస్థను ప్రక్షాళన చేయాలన్నారు బొద్దింకల స్ఫూర్తితో వృద్ధుల సమస్యలు పరిష్కారం సంక్షేమం కోసం సీనియర్ సిటిజన్స్ కమిషన్ ఏర్పాటు తదితర సమస్యల సాధనకు తాబేలు ఉద్యమం చేపట్టాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల నుంచి సంఘాలు కోరుతున్నాయని పేర్కొన్నారు ఈసమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పిసి హన్మంత్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం ఉపాధ్యక్షులు ఎండి యాకూబ్ వెల్ముల ప్రకాష్ రావు మానాల కిషన్ పబ్బా శివానందం రాజేశ్వర్ సత్యనారాయణ కండ్లే గంగాదర్ కరుణ విజయ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

తెలుగు విశేష ప్రతిపా పురస్కారానికి ఎంపికైన కామని లక్ష్మయ్య



కోరుట్ల జులై 26 (వుదయం ప్రతినిధి) తెలుగు భాష సాహిత్యంలో కృషి చేస్తున్నందుకు తెలుగు వెలుగు ఆణిముత్యాలు వ్యాసాలు వివిధ రచన వ్యాసాంగం చేస్తున్నందుకు కోరుట్ల మండలం జోగిన్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న కామణి లక్ష్మయ్య కు జాతీయ తెలుగు విశేష ప్రతిభ పురస్కారానికి ఎంపికైనట్లు జాతీయ తెలుగు సరస్వతీ పరిషత్ కార్యనిర్వహక అధ్యక్షులు కేశిరాజు రాంప్రసాద్ తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మయ్య రచనలు పలు పత్రికల్లో ప్రచురితమయ్యాయని 2017 లో జగిత్యాల జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు అందుకున్నారని తెలిపారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంబటి వెంకట్రాజం మాట్లాడుతూ తెలుగు భాషను బోధిస్తూ విద్యార్థుల్లో భాషా నైపుణ్యాలు పెంపొందిస్తున్నారని సాహితీ రంగంలో చేస్తున్న కృషికి విశేష ప్రతిభ పురస్కారాన్ని జాతీయ తెలుగు సరస్వతి పరిషత్తు ఆధ్వర్యంలో డాక్టర్ సి నారాయణరెడ్డి జయంతి వేడుకల సందర్భంగా జులై 28 మంగళవారం సాయంత్రం న్యూఢిల్లీలోని ఆంధ్ర అసోసియేషన్ భవన్ లో పలువురు కేంద్ర మంత్రులు పార్లమెంటు సభ్యుల సమక్షంలో అందజేస్తున్నట్లు తెలిపారు కామాని లక్ష్మయ్య పురస్కారం ఎంపిక రావడం పట్ల ప్రముఖ రచయితలు కట్టుకోజుల మనోహర చారి కవులు నేరెళ్ల రామకృష్ణ శాస్త్రి చెరుకు మహేశ్వర శర్మ డాక్టర్ వాసరవేణి పరుశరాములు ఉపాధ్యాయ సంఘం నాయకులు దాసరి రామస్వామి బందెల శ్రీనివాస్ వేల్పుల స్వామి యాదవ్ కుంభాల శ్రీనివాస్ గుర్రం శ్రీనివాస్ గట్టు రమేష్ నర్సయ్య మండల విద్యాధికారి గంగుల నరేష్ పాత్రికేయులు తదితరులు అభినందించారు

భారత సైనికుల త్యాగమే దేశానికి రక్ష

విజయ్ దివస్ సందర్భంగా సైనికులకు సన్మానం

కామారెడ్డి, జూలై 26 (వుదయం ప్రతినిధి):లయన్స్ క్లబ్ ఆఫ్ వివేకానంద, కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధంలో భారత సైనికుల వీరోచిత పోరాటం వల్లనే దేశానికి విజయం సాధించడం జరిగిందని ఈ దేశంలోని ప్రజల ప్రాణాలను కాపాడడం కోసం నిరంతరాయంగా పాటు పడుతున్న భారత సైనికుల సేవలు ఎంతో విలువైనవని అన్నారు. ఈ దేశం కోసం ప్రాణం త్యాగానికి కూడా వెనకాడని వ్యక్తులే భారత సైనికులని ఆ సైనికుల త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని అన్నారు. ఈ దేశం కోసం బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో పని చేస్తున్న సైనికులు బండి ప్రభాకర్, మొతాజి బాలకిషన్, రిటైర్డ్ మిలటరీ సైనికులు షేక్ గౌస్ ఉద్దీన్, ఏదుల్లా రంజిత్ రెడ్డి లను ఆదివారం సన్మానించడం జరిగింది. దేశ యువత సైన్యంలో పని చేయడానికి ముందుకు రావాలని, ఈ దేశం కోసం ఎందరో సైనికులు ప్రాణాలను అర్పించారని వారందరికీ నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. కార్గిల్ యుద్ధం 527 మంది వారి ప్రాణాలను దేశం కోసం అర్పించారని వారు త్యాగం మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జోన్ చైర్ పర్సన్ చిలువేరి మారుతి, కార్యదర్శి కిరణ్ కుమార్, ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్ష వెంకటరమణ, కొంక దేవేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

మల్లికార్జున ఖర్గే ను కలిసిన రాజభద్రయ్య

హసన్ పర్తి జూలై (వుదయం ప్రతినిధి): ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ను టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య ఆదివారం బెంగళూర్ లోని ఖర్గే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాజభద్రయ్య తనకు తెలంగాణలో రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పదవి ఇవ్వాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాజ భద్రయ్య తాను గత 34 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో నే ఉంటూ, ప్రతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు కృషి చేశానని ఖర్గే కు వివరించారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన ప్రతి సీనియర్ నాయకులను గుర్తించి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని రాజభద్రయ్యకు ఖర్గే తెలిపారు. మల్లికార్జున ఖర్గే ను కలిసిన వారిలో టీపీసీసీ ఎస్సీ విభాగం వైస్ చైర్మన్ బందెల రాజభద్రయ్య, కాంగ్రెస్ నాయకులు పల్లకొండ మహేశ్వరీ, గడ్డం గోపాల్ రెడ్డి, పద్మాకర్ రెడ్డి, మంచాల దామోదర్, కోడం విష్ణు తదితరులు ఉన్నారు.

ఏపీజేఎస్ఏ క్రికెట్ టోర్నీ విజేత తెలంగాణ జట్టు!

వరంగల్, జూలై 26 (వుదయం ప్రతినిధి) : ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ (ఆప్రాజీఆ) ఆధ్వర్యంలో స్థానిక లయోలా కాలేజీ గ్రౌండ్స్‌లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ జర్నలిస్టుల జట్టు ఘన విజయం సాధించింది. హోరాహోరీగా సాగిన ఫైనల్ పోరులో కడప జట్టుపై 10 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది.

?మొత్తం 14 జట్లు పాల్గొన్న ఈ ప్రతిష్టాత్మక టోర్నమెంట్‌లో అద్భుత ప్రదర్శననతో తెలంగాణ, కడప జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. టాస్ గెలిచి తొలిత బ్యాటింగ్ చేసిన తెలంగాణ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 106 పరుగుల గౌరవప్రదమైన స్కోరు సాధించింది.

?అనంతరం 107 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన కడప జట్లు, తెలంగాణ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్ ధాటికి 96 పరుగులకే పరిమితమైంది. దీంతో తెలంగాణ జట్టు 10 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది.?తెలంగాణ జట్టు విజయంలో రవికిరణ్, బొడిగె శ్రీను, మున్నా, ప్రశాంత్, శ్రీకాంత్, రామరాజు, వాజిద్, గంగాధర్, గురుప్రసాద్, రాజ్ కుమార్, గణేష్, ఇమ్రాన్, అన్వేష్, హేమంత్, షేక్ రఫీ, ఆనంద్, రామారావు, అన్వేష్ రెడ్డిలు ఆల్ రౌండ్ ప్రదర్శనతో కీలక భూమిక పోషించారు. విజేతగా నిలిచిన తెలంగాణ జట్టును పలువురు సీనియర్ జర్నలిస్టులు, క్రీడాభిమానులు అభినందించారు.